బుధవారం 7, ఫిబ్రవరి 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక | వరంగల్ | సంచిక :01 | సంపుటి :06 | పేజీలు : 04 | వెల : 05

## 13న చలో నల్గొండ

- కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిన సర్కారు నిర్ణయంపై పోరాటం..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడతాం..
- బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

04




# అన్వేషణ!

## టిక్కెట్ల వేటలో ఉద్యోగులు..



- లోకసభ ఎన్నికల బరిలో దిగేందుకు ఆసక్తి..
- ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆశావహుల క్యూ
- పార్టీల అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు..
- టిక్కెట్ కోసం శతవిధాల యత్నాలు..
- పోలీస్ శాఖ నుంచి పోటీకి ఉన్నతాధికారులు సై..
- టిక్కెట్ తమకే వస్తుందంటున్న ఆశావహులు..
- అవకాశమిస్తే పోటీకి రెడీ.. పుల్లా శోభన్ కుమార్

02

లోకసభ ఎన్నికలకు నగారా మోగనున్న వేళ రాజకీయాలు మరింత వేడెక్కాయి. బరిలో నిలిచేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఎలాగైనా ఈసారి టిక్కెట్ సాధించి పార్లమెంట్ బరిలో నిలిచేందుకు పక్కా ప్రణాళికతో పావులు కదుపుతున్నారు. అయితే, గతంలో ఎన్నడూ లేనవిధంగా వివిధ పార్టీల నుంచి పోటీ చేసేందుకు ఉద్యోగులు ఆసక్తి చూపుతుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇందులో ఉద్యోగ విరమణ పొందినవారు ఉండగా.. మరికొందరు టిక్కెట్ వస్తే ఉద్యోగానికి రాజీనామా చేసే బరిలో నిలిచి వారి భవితవ్యం తేల్చుకోనున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ తీవ్రంగా ఉండనుండటంతో ఈ రెండు పార్టీల నుంచి టిక్కెట్ దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆ దిశగా తమకు తెలిసిన వారి ద్వారా అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు ముందే రాజకీయాలు హీటెక్కాయి. –అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి




## వెంకన్న.. ఇదేందన్నా..

- ఆ సెక్షన్ ఆఫీసర్ కనుసన్నల్లోనే కర్ర వ్యాపారం..
- ఎల్కతుర్తి సెక్షన్ పరిధిలో విచ్చలవిడిగా దందా..
- ఎన్ వోసీ పేరుతో వసూళ్ల పర్వం..
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న కర్ర వ్యాపారులు..
- 'మామూలు'గా తీసుకుంటున్న అటవీశాఖ అధికారులు
- రవాణా పేరుతో ఒక్కో ట్రాక్టర్ కు రూ. రెండు వేలు చొప్పున ముడుపులు..
- నెలలో రూ.లక్షల్లో ఆదాయం గడిస్తున్న అధికారులు

02

ఆ శాఖలో ఆఫీసర్ చెప్పిందే వేదం.. ఆయన మాటే శాసనం.. ఏ పనైనా తనను కలిస్తే చిటికెలో జరిగిపోతుంది. తనను కాదని ముందుకెళ్తే.. పని జరగదు. అయితే ఆ సార్ ద్వారా పని చేయించుకోవాలంటే కొంత 'ప్రాసెస్' ఉంటుంది. అది ఫాలో అయితే చాలు. కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు ఎవరినైనా మేనేజ్ చేయగలడు. ఒక మాటలో చెప్పాలంటే ఆయన ఆ శాఖకు పట్టిన చీడ.. పీడ.. ఇప్పుడిదంతా ఎందుకంటారా..? ఆ సార్ చేస్తున్న దందా అంతా ఇంతా కాదు.. అటవీశాఖలో పనిచేస్తున్న ఓ సెక్షన్ ఆఫీసర్ కర్ర వ్యాపారులకు 'బంగార్రాజు'గా మారాడు. ఆయనే అధికారులకు వ్యాపారులకు సమన్వయ, సంధానకర్త.. ఆయనను ప్రాసెస్ ప్రకారం కలిస్తే చాలు.. అన్నీ తానై చూసుకుంటాడు. కర్ర దందా చేసే వ్యాపారులు ఆ సార్ను కలిసి కర్ర తరలింపునకు సంబంధించిన ఎన్ వోసీ (నిరభ్యంతర పత్రం) తీసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇంత జరుగుతున్నా.. ఆ సెక్షన్ ఆఫీసర్పై ఎలాంటి చర్యలు తీసుకోవడం విమర్శలకు దారితీస్తోంది.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి



బాల్క సుమన్ పై
## భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు..

03

- సీఎం రేవంత్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసన
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బాల్క సుమన్ దిష్టిబొమ్మల దహనం..